# వాక్యానుసారమైన బాప్తీస్మము

*ప్రభువునందు ప్రియమైన సహోదరీ, సహోదరులకు మన ప్రభువును రక్షకుడును అయిన యేసు క్రీస్తు నామమును బట్టి సుభవందనములు తెలియజేయు చున్నాము. ప్రభువు కృపను బట్టి బాప్తీస్మమునకు సంబంధించిన ఒక సత్యమును మీకు చెప్పవలెనని ఆశపడుచున్నాము.*

*బాప్తీస్మమిచ్చువాడైన యోహాను ప్రభువైన యేసు క్రీస్తు మొదటి రాకడను తెలుపుటకు వచ్చినప్పటినుండి బాప్తీస్మము క్రైస్తవ సంఘములో ఒక భాగమైనది. యోహాను మారుమనస్సు నిమిత్తము యొర్దానులో బాప్తీస్మమిచ్చుచుండెను. (మత్తయి 3:1) మరియు ఆయన సందేశము యేసు క్రీస్తును ప్రభువుగా అంగీకరించుటకు ప్రజల హృదయములను సిద్ధపరచునదై యుండెను. (యెషయ 40:3) యేసు యోహానుచే బాప్తీస్మము పొందెను. (మత్తయి 3:13-15) ఆయన మనకు ఉదాహరణముగానున్నాడు.*

***అనేకులు యేసు క్రీస్తును తమ రక్షకునిగాను, ప్రభువుగాను అంగీకరించి, వారి సంఘములలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను గుర్తింపు మాటల ద్వారా బాప్తీస్మము పొందుచున్నారు. ఇది మత్తయి 28:19 లో*** *"మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు"* ***అను దేవుని వాక్య అధికారముతో బాప్తీస్మమిచ్చుచున్నారు.***

**వీరైతే దేవుని ప్రతి వాక్యమును సత్యమని గుర్తించుచునే** అపొ.కా. 2:38 "మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" **అను వాక్యమును నిరాకరించడమో, ప్రక్కకు త్రోసిపుచ్చడమో చేయుచున్నారు. ఎందుకనగా వారి సంఘము** అపొ.కా. 2:38**; యొక్క ప్రత్యక్షతను పొందకున్నది. పేతురు యొక్క మాటలను ప్రభువునకు తరువాయిగా భావించుచున్నారు.**

మత్తయి 4:14**; లో యేసు ఈవిధముగా చెప్పుచున్నాడు -** "మనుష్యుడు రొట్టెవలన మాత్రమే కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతీ మాట వలనను జీవించును." **అందువలన** అపొ.కా. 2:38**; లో పేతురు ద్వారా పలుకబడిన మాటలు** మత్తయి 28:19 **లో యేసు చెప్పిన దానికి వ్యతిరేకమా? అను ప్రశ్న కలుగుచున్నది.**

**దేవుని వాక్యము దానికి అదియే వ్యతిరేకము కానేరదు. అలాగుననే** మత్తయి 28:19 **కి** అపొ.కా 2:38 **ఏ విధముగాను వ్యతిరేకము కానేకాదు. మానవులు తమ సొంత ఆలోచన ప్రకారము పైరెండు వాక్యములను అపార్థము చేసుకొని ప్రజలను తప్పుగా నడిపించబడుటకు కారణమగుచున్నారు.**

**అయితే** మత్తయి 28:19 **మరియు** అపొ.కా 2:38 **యొక్క ప్రత్యక్షతను మరియు తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు 'పేరు' ఏమైయున్నది. అను విషయము ఈ ప్రతిని చదువుచున్న మీరు గ్రహించవలసిన అవసరం ఎంతైననూ ఉంది.**

**తండ్రి అనునది పేరు గాదు, కుమారుడు అనునది పేరుగాదు, పరిశుద్ధాత్మ అనునది కూడా పేరుగాదు**

**అలాగుననే తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు 'నామము' అనగా పేరు "యేసు క్రీస్తు" అని పరిశుద్ధాత్ముడు పేతురు ద్వారా మాట్లాడుచున్నాడు.**

**యేసు ఈవిధముగా బాప్తీస్మము తీసుకొనమనెను అది నాకు చాలును అని మీరు చెప్పవచ్చును. అది యేసు ఆజ్ఞ అయియున్నది అది ముమ్మాటికి నిజము.**

**కానీ** తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామము "ప్రభువైన యేసు క్రీస్తు" గానున్నది.

| | | |
|---|---|---|
| తండ్రి యొక్కయు,<br>కుమారుని యొక్కయు,<br>పరిశుద్ధాత్మ యొక్కయు | నామము<br>(లేదా)<br>పేరు | ప్రభువైన యేసు క్రీస్తు |

**కొంతమంది ఈవిధముగా చెప్పుకుందురు. "మా తండ్రి కొన్ని ఆస్థులకు కలిగి యున్నాడని లేదా మా కుమారుడు డాక్టర్ చదివియున్నాడు." అని. అయితే ఆ ఆస్థులకు సంబంధించిన డ్యాకుమెంట్స్ పై వారియొక్క తండ్రి పేరు: (ఉదా:) 'సదానందం' అని వ్రాయబడి ఉంటుంది గాని కేవలం 'తండ్రి' అని వ్రాసి ఉండదు కదా; అలా ఉన్న యెడల ఆస్తులు ఎవరికినీ చెందవు. అలాగే డాక్టర్ 'సర్టిఫికెట్' పై 'కుమారుడు' అని కాకుండా మీకుమారుని యొక్క పేరు: (ఉదా:) 'దీపక్' అని వ్రాసి ఉంటుంది. అలా కాకుండా కేవలం 'కుమారుడు' అని వ్రాసిన ఆ సర్టిఫికెట్ కు ఎటువంటి విలువా ఉండదు.**

**అలాగే మీరు తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామము అను గుర్తింపు మాటల వలన బాప్తీస్మము పొందినట్లయిన మరలా ప్రభువైన యేసు క్రీస్తు నామమున బాప్తీస్మము పొందవలసిన వారుగా ఉన్నారు.**(అపొ.కా. 19:1-5) ప్రతి క్రైస్తవుడు అపొ.కా. 2:38 **ప్రకారము బాప్తీస్మము పొదవలసి యున్నది.** కొలస్సి 3:17 **లో** మాట చేత గాని, క్రియ చేత గాని మీరేమి చేసిననూ, ప్రభువైన యేసు ద్వారా, తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తులు చెల్లించుచూ సమస్తమునూ, ఆయన పేరట చేయుడని **చెప్పబడుచున్నది. నిశ్చయముగా ఒప్పుదల, క్రియ అను మాటయే బాప్తీస్మమైయున్నది.**

## దేవుడు ఒక్కడే

**దేవుని వాక్యమందు దేవుడు త్రిత్వవ్యక్తులుగా ఉన్నారనుటకు వాక్యాధారమేమియు లేదు. త్రిత్వ బోధ వాక్యమునకు వ్యతిరేకమును, తప్పిదమునై యున్నది.** యోహాను 4:24 "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను." మార్కు 12:29 **లో** "ఓ ఇశ్రాయేలు వినుము, మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు." **మరియు** ఎఫెసి 28:19 ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికీ తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికీ పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు."
**దేవుడు శరీరధారియై మన మధ్య నివసించెనని బైబిల్ స్పష్టముగా చెప్పుచున్నది.** యోహాను 14:17. "**కుమారుడైన యేసు శిష్యులతో మాట్లాడుచూ** "మీరు నన్ను ఎరిగి యుంటే నా తండ్రిని ఎరిగి యుందురు: ఇప్పటినుండి మీరాయనను ఎరుగుదురు. ఆయనను చూచియున్నారని చెప్పెను."

**తిమోతి 3:16, నిరాక్షేప ముగా దైవ భక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది. ఆయన(దేవుడు) సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను, ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పు పొందెను, దేవదూతలకు కనబడెను, రక్షకుడని జనములలో ప్రకటింపబడెను, లోకమందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను (యేసు)**

**రోమన్ కేథోలిక్ సంఘము క్రీస్తు శకము 325 సం. లో నైసియా సమాఖ్యలో ఒక్కడే దేవుడు అను వాక్యమునకు బదులుగా త్రిత్వ బోధను, మరియు ప్రభువైన యేసు క్రీస్తు నామమున బాప్తీస్మమునకు బదులుగా గుర్తింపు మాటలైన తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములో అను బాప్తీస్మమును, దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా అంగీకరించి మార్పు చేసింది.**

**వాక్యానుసారమైన బాప్తీస్మమునకు వాక్య ఋజువులు**

| | |
|---|---|
| **అపో.కా.** | **2:38** |
| | **8:14-16** |
| | **10:48** |
| | **19:1-5** |
| | **22:16** |
| **గలతి** | **3:27** |
| | **6:3-6** |

**మీయొక్క సందేహములకు మరియు వివరములకై సంప్రదించంటి.**



బ్రదర్. B.డేవిడ్ రాజు
ప్రభువైన యేసు క్రీస్తు సంఘం
గోగన్నమఠం, పొన్నమండ పోస్ట్
మామిడికుదురు మండలం
తూర్పు గోదావరి జిల్లా
ఆంధ్రప్రదేశ్ . 533248
ఫోన్ నెం. 9866529570

*Visit Our Website*: **www.revelationofjesus.org**
*E-Mail Us*: **revelationofjesus@gmail.com**